
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
5 ఫిబ్రవరి 2025
పేజీలు : 08






# నిజం వైపు జనంసాక్షి

- మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు
- రైతుకాలనీ, నందిగామా, చించోడు ప్రాంతంలో ఉన్న ఆస్తుల సంగతేంటి?

## ఆశ్రమ ఆస్తుల వ్యక్తిగత బదలాయింపు శ్రేయస్కరం కాదు

ధర్మ ఏవ హతోహంతి, ధర్మో రక్షతి రక్షితః.. తస్మాత్ ధర్మో న హంతవ్యో, మానో ధర్మోహతోవధీత్.. ధర్మో రక్షతి రక్షితః అనే వాక్యం ఆశ్రమ "మహర్షి వాల్మీకి" రచించిన రామాయణంలోని ఒక శ్లోకం అని "ధర్మాన్ని మనం అనుసరిస్తే ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుందనీ" చెప్పబడిందని దీని ప్రకారం ధర్మాన్ని బాధిస్తే అది తిరిగి మననే బాధిస్తుందనీ ధర్మ రక్షణ చేస్తే అది మనను రక్షిస్తుంది.. కాబట్టి ధర్మాన్ని నాశనం చేయకూడదని దీని అర్థమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టనంలోని శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ నిర్వహణ, ఆస్తుల విషయంలో జనంసాక్షి ప్రచురించిన కథనాలపై మీడియా సమావేశం నిర్వహించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు, వ్యాపారస్తులు పలబట్ల పాండురంగం, పలబట్ల బాల్ రాజు, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు ఓగ్గు కిషోర్ పాల్గొన్నారు.

షాద్ నగర్ (జనంసాక్షి)

6





# ప్రాణం పోయింది.. న్యాయం చేయండి

**రోడ్డు ప్రమాదం జరిగిన నెలకు పోలీసులను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు**

**న్యాయం చేయమని మృతుడి భార్య కుమారుడి వేడుకోలు**





**షాద్ నగర్ (జనంసాక్షి) :**
తండ్రి కుమారుడు ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై వెళ్లారు. మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం జరిగి తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించిన ఫలితం దక్కలేదు. చికిత్స పొందుతూ తండ్రి కన్నుమూశాడు. ఈ ఘటన చోటుచేసుకొని నెల రోజులు అయ్యింది. న్యాయం చేయాలని కోరుతూ మృతుడి భార్య కుమారుడు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కరు! ఇప్పుడు తామేమీ చేయలేమని పోలీసులు చెప్పడంతో మృతుడి భార్య కుమారుడు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు..!

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన పందిరి నారాయణ (48) ఆయన కుమారుడు పందిరి వర్ధన్ గత సంవత్సరం డిసెంబర్ 11న బైకుపై షాద్ నగర్ నుండి కేశంపేట మండలంలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామం నుండి వెళ్తున్న క్రమంలో ఆల్టో కారు బైకును ఢీకొట్టడంతో బైకుపై వెనకాల కూర్చున్న పందిరి నారాయణకు తలకు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే షాద్ నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ నారాయణ మృతిచెందాడు. ఇంటికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు డెడ్ బాడీని పూడ్చిపెట్టడం కాకుండా కాల్చి అంత్యక్రియలు నిర్వహించారు. నెల రోజుల తర్వాత ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ వెళ్ళితే.. శవం లేదు, కాబట్టి తాము ఏం చేయలేమని పోలీసులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు.

## నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా
# అభివృద్ధి పనులను చేపట్టాలి



**కొడంగల్, ఫిబ్రవరి 04 (జనం సాక్షి):**
నీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా అబివృద్ధి పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత శాఖల అధికారుల ను ఆదేశించారు. మంగళవారం కడ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖలు చేపట్టే పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఇప్పటికే మంజూరు అయిన పనులను మొదలు పెట్టాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఉమ్మడి సర్వేలు చేపట్టి సమస్యలు తలెత్తకుండా పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నీటి సరఫరాకు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పనులు చేపట్టే క్రమంలో విద్యుత్తు, నీటి సరఫరాకు నిలిపి వేసేటప్పుడు ముందస్తుగా మీడియా ద్వారా ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భవనాల మరమ్మత్తులతో పాటు విద్యుత్తు, పెయింటింగ్ పనులు చేపట్టి భవనాలను అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. కడలో మంజూరు ఆయిన అంగన్ వాడి, మండల సమీకృత భవనాలు, ప్రహరి గోడ, అదనపు తరగతి పనులను వెంటనే ప్రారంభించాలని కలక్టర్ తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరు ఆయిన 5 లక్షల లోపు సీసీ రోడ్డు పనులను చేపట్టాలని అదేవిధంగా గ్రామ కూడళ్ళలో నాణ్యమైన హైమాక్స్ వీధి దీపాలు సమకూర్చాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత్ నాయక్, మిషన్ భగీరథ ఎస్ఇ జగన్మోహన్ , ఇఇ చల్మారెడ్డి , విద్యుత్తు శాఖ ఎస్ఇ నీలావతి, తహసిల్దార్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.




# కంటికి చిక్కిందా అంతే సంగతి

**ఉప్పల్ ఫిబ్రవరి 4 (జనం సాక్షి):** ఉప్పల్ సర్కిల్ పరిధిలో ప్రవేశపెట్టిన మోంటెడ్ కెమెరా వాహనాలతో ఇప్పటికే టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ రూ.1.60 లక్షలు, పారిశుద్ధ్య విభాగం రూ. 1.10 లక్షల జరిమానా విధించినట్లుగా తెలిపారు. రోడ్లపై వ్యర్థాలు ఉంటే పారిశుద్ధ్య విభాగం, నిర్మాణ వ్యర్థాలు ఉంటే టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ గుర్తిస్తూ జరిమానా విధిస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చెయ్యి





- **మంత్రులు, ఎంపీలు ఉన్నా ఫలితం శూన్యం**
- **రాబోయే రోజుల్లో కేంద్రానికి తగిన గుణపాఠం : యూత్ కాంగ్రెస్ నాయకులు**

**తాండూరు ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి మిగిలిందని తాండూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళ వారం తాండూరు పట్టణం ఇందిరా చౌక్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్య ంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రా నికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. రాష్ట్రానికి దక్కాల్సిన హక్కులు, వాటాలు, నిధులలో అసంతృప్తికి గురి చేసిందన్నారు. తెలంగాణ సమస్యలు, అభివృద్ధి అంశాలను పూర్తిగా విస్మరించిందన్నారు. తెలంగాణ నుంచి బీజేపీ తరుపున ఇద్దరు కేంద్ర మంత్రులు, 6 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. బీజేపీతో తెలంగాణకు ద్రోహం జరిగిందని చెప్పుకొచ్చారు. యూపీ బీహార్‌కే నా బడ్జెట్ తెలంగాణకు లేదా అని నిలదీశారు. రాబోయే రోజుల్లో కేంద్రానికి తగిన గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, తాండూరు మండల అధ్యక్షులు సుధాకర్, పెద్దేముల్ మండల అధ్యక్షులు మహేష్, బషీరాబాద్ మండల అధ్యక్షులు సతీష్, అల్తాఫ్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు ప్రేమ్ తోపాటు రవి, రఫీక్, రామకృష్ణ, ప్రవీణ్, చరణ్, హరీష్ గౌడ్, సునీల్, సుధీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి తరం నాయకుడు మగ్దూం మొహియుద్దీన్

- **శంషాబాద్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు**



శంషాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) : తెలంగాణ సాయుధ పోరాట వీరుడు తెలంగాణ తొలి తరం నాయకుడు మగ్దూం మొయినుద్దీన్ జన్మదిన వేడుకలను శంషాబాద్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సిపిఐ జిల్లా నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు మగ్దూం మొయినుద్దీన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ నాడు నిజాం సైన్యానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయిధరహిత పోరాటాన్ని నడిపి వేలాది గ్రామాలను విముక్తి చేసి వేల ఎకరాలను పేదలకు పంచిన వీరుడు మొయినోదిని ఆయన కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తితో సిపిఐ 100 శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న తరుణంలో ఆయన జయంతి వేడుకలను నిర్వహించుకోవడం గొప్పఅనుభూతిని కలిగిస్తున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆంధ్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, రామస్వామి, కార్యవర్గ సభ్యుడు సామిడి శేఖర్ రెడ్డి, రామకృష్ణ, బాతరాజు, నరసింహ, యాదగిరి, మండల కార్యదర్శులు సత్తిరెడ్డి, శ్రీనివాస్, నక్కలి జంగయ్య, శ్రీదేవి, నర్రగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి క చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనవ్వకుండా జాగ్రత్త వహించాలి

- **ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు**
- **విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత పౌరులుగా రాణించాలి**
- **హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు**



**యాచారం, ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** యాచారం మండలం నక్కర్త మేడిపల్లి జడ్పీ హైస్కూల్లో గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సిఐ లిక్కి కృష్ణంరాజు ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్గొన్న ఏసిపి కె పి వి రాజు మాట్లాడారు. మొదట ఏసీపి విద్యార్థులు తాము అభ్యసిస్తున్న చదువు గురించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎసిపి మాట్లాడారు. విద్యార్థులు ప్రధానంగా చెడు వ్యసనాలకు లోనవ్వకుండా ఉండేలా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మొబైల్ ఫోన్లకు ఆకర్షితులు కాకుండా లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళికబద్ధంగా చదివి సమాజంలో ఉన్నత పౌరులుగా రాణించాలని పాఠశాలకు, తల్లిదండ్రులకి సమాజానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. సైబర్ క్రైమ్ నేరాలకు గంజాయికి అలవాటు పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన పోలీస్ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ చెందిన ఎస్సై ఎం. తేజం రెడ్డి, గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



# మల్లన్న స్వామిని దర్శించుకున్న టిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి

**శంషాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న జాతరలో భాగంగా మంగళవారం బిఆర్ఎస్ నాయకులు పటోళ్ల కార్తిక్ రెడ్డి మల్లన్న స్వామి కళ్యాణోత్సవములు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రావు, జిల్లా డిసిసిబీ డైరెక్టర్ సతీష్,మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ పాషా, కొన్నెమొల్ల శ్రీనివాస్, రాష్ట్ర, రాము నాయక్, బిఆర్ఎస్వి విద్యార్థి అధ్యక్షులు మంచర్ల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయ కులు శంకర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, రమణ రెడ్డి, రాజేందర్,పరంధాములు, నరేష్ గౌడ్, చరణ్, గోపాల్, హనుమంతు ,మురళి, రాఘవేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు తమ వివరాలను జాబితాలో పరిశీలించుకోవాలి

- **యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి**
- **మండల కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం**



**యాచారం, ఫిబ్రవరి 04 (జనం సాక్షి):** రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాజకీయ పార్టీల నాయకులతో అన్ని గ్రామాల్లోని అనుబంధ ఓటర్ల జాబితాలకుకు సంబంధించిన సమీక్ష సమావేశము నిర్వహించారు. ఓటర్ల అన్ని వివరాలను జాబితాల్లో సమగ్రంగా పరిశీలించుకోవాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ అన్నపూర్ణేశ్వరి 25వ వార్షిక మహోత్సవాలు

- **జగన్ గురూజీ ఆధ్వర్యంలో మాహ ఉత్సవాలు**
- **హాజరైన తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ**



**కూకట్ పల్లి, పిబ్రవరి 04(జనంసాక్షి):** జగన్ గురూజీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలకు జగన్ గురువు ఆహ్వానం మేరకు కూకట్పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేశాలు ఆధ్వర్యంలో తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ హాజరయ్యారు. వారితోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని పట్నం మహేందర్ రెడ్డి కొనియాడారు.. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి సంజీవరావు, మేకల మైకల్, భీమ్ రావు, రేష్మ, తమ్మినేని ప్రవీణ్ కుమార్, కే బాబు, రాజుముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు పాల్గొన్నారు.

# ఓటర్ తుది జాబితాపై అఖిలపక్ష సమావేశం



## తలకొండపల్లి ఎంపీడీవో శ్రీకాంత్

**తలకొండపల్లి ఫిబ్రవరి04 (జనంసాక్షి):** మండలంలో సవరించిన ఓటర్ తుది జాబితాను మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో శ్రీకాంత్ ఓటర్ జాబితా వివరాలను వెల్లడించారు. తలకొండపల్లి మండలంలో లోని 32 గ్రామపంచాయతీలకు సంబంధించిన మొత్తం ఓటర్లు 37,785 ఉన్నట్లు తెలిపారు.వీటిని 272 వార్డులుగా ఖరారు చేసినట్లు ఎంపీడీవో శ్రీకాంత్ అఖిలపక్ష సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల ఓటర్ లిస్టులో పురుషులు 19082,స్త్రీలు 18702,ట్రాన్స్ జెండర్.1,ఓట్లు ఉన్నాయన్నారు. అదేవిధంగా మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీఓ రఘు,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శంకర్,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రవి గౌడ్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పాండు,కాంగ్రెస్ నాయకులు డి.మోహన్ రెడ్డి,రవి యాదవ్, బొల్లయాదగిరి. ఆవాంచ నరసింహారెడ్డి,పోతుగంటి గణేష్,మల్లేష్ యాదవ్,పుట్టపాండు,కుమ్మరి తిరుపతి,రమేష్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మంచినీటి బోర్



**శంషాబాద్, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి మల్లన్న గడ్డలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బిజెపి నాయ కులు కుమార్ యాదవ్, గురువారెడ్డి, ప్రదీప్ రెడ్డి తో కలిసి మంగళవారం బిజెపి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. వేసవి కాల నేపథ్యంలో భక్తులకోసం మంచినీటి సమస్యను తీర్చడానికి తన వంతు ప్రయత్నం గా సొంత నిధులతో ఆలయ ప్రాంగణంలో బోర్వెల్ ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు బిజెపి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బత్కు శ్రీనివాస్ యాదవ్, జగ్గీవన్ రెడ్డి, వంశీ యాదవ్, మొండే కుమాంమల్లేష్ యాదవ్, యాదవ్ వేమారెడ్డి, కమలమ్మ, రాజిరెడ్డి, వినయ్ వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహకారం

## వివిధ రూపాల్లో దాతల నుండి సేకరించిన రూ,18 వేలు అందజేత

**తలకొండపల్లి ఫిబ్రవరి 04(జనంసాక్షి):** మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన శ్రీ వర్ధన్(28)కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి భార్య కుమారుడు ఉన్నారు. అతని చిన్నతనంలోనే తల్లిదండ్రిని కోల్పోయాడు. నిరుపేద కుటుంబం,చిన్న వయసులోనే కిడ్నీ వ్యాధి రావడంతో ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనందున తన ఆరోగ్య స్థితిని వీడియో రూపంలో తీసి వంగూరు శివ,డీజే చింటూ,లు సామాజిక మాధ్యమాలలో పంపించడం ద్వారా పలువురు మానవతావాదులు,స్పందించి దాతల ద్వారా సేకరించిన రూ,18 వేలను తోటి మిత్రులు మంగళవారం శ్రీ వర్ధన్,కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్న వయసులోనే కిడ్నీ జబ్బుతో బాధపడుతున్న శ్రీ వర్ధన్ కు,గొప్ప మనసున్న వారు, మానవతా వాదులు స్పందించి వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జినుకుంట్ల భాస్కర్,కళ్యాణ్,సాయిరాం,పెంటమాల మహేష్, కళ్యాణ్ కర శరత్, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ పూర్ణచందర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల,ఫిబ్రవరి 04 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపాలిటీ కమిషనర్‌గా విధుల్లో చేరిన పూర్ణ చందర్ ను మంగళవారం చేవెళ్ల సహకర సంఘం ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పలువురు నాయకులతో కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్గారి మల్లారెడ్డి, మల్‌గారి శ్రీకాంత్ రెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి, దుర్గా ప్రసాద్ తదితరులున్నారు.

# విహారయాత్రకు వెళ్ళిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు

**బొంరాస్‌పేట,ఫిబ్రవరి 4(జనం సాక్షి):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు విద్యా,విజ్ఞాన విహారయాత్రలో భాగంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించినట్లు హెచ్ఎం హరిలాల్ తెలిపారు. విహారయాత్రలో భాగంగా నాగార్జునసాగర్ మ్యూజియం, సాగర్ బోటింగ్, సాగర్ పవర్ హౌస్, బుద్ధ వనాన్ని సందర్శించడం జరిగిందన్నారు. విహారయాత్రలో ఉపాధ్యాయులు బకారం మల్లయ్య, బకారం చంద్రశేఖర్, అనిల్, శివరాజు, వెంకటయ్య, మాధవరెడ్డి ఉన్నారు.

# లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలి

**చేవెళ్ల,ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :**
లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం దామరగిద్దలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఈ నెల ఏడవ తేదీ నాడు హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి తరలివచ్చి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా తాళ్లపల్లి చంద్రయ్య ,ఉపాధ్యక్షులుగా బోడ సిమోన్, ప్రధాన కార్యదర్శిగా బోడ పవన్ కుమార్, కార్యదర్శు లుగా డప్పు మహేందర్, కానపుర ప్రశాంత్, అధికార ప్రతినిధిగా కానాపురం నరేందర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా బోడ యేశోబ్, సభ్యులుగా నవీన్ నర్సింలు తాళ్లపల్లి నర్సింలు కానాపురం మహేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగ్జీవన్ యూత్ క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

# వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- వైద్య శిబిరానికి విశేష స్పందన
- ఉచిత వైద్య సేవలు నిర్వహించడం అభినందనీయం
- మాజీ కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్



**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** పట్టణంలో నూతనంగా నిర్మించిన వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .మంగళవారం తాండూర్ పట్టణం గాంధీ నగర్ వార్డ్ నం: 20 లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ సంగీత ఠాగూర్ హాజరై ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ విజయ్ కుమార్ తో పాటు నర్సింగ్ స్టాఫ్ మరియు బృందం సేవలు అందించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వినాయక సూపర్ స్పెషలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలను పట్టణ ప్రజలకు వివరించారు. వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిరంతరం వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఆస్పత్రిలో నిరంతరం అందుబాటులో ఉండే వైద్య సేవలను గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఉన్న సేవలు, సర్వీసెస్‌లు జనరల్ వైద్యుడు, కార్డియాలజీ ఈఎన్.టి, ఆర్థోపెడిక్, పల్మోనాలజీ, పీడియాట్రిక్స్, గైనకాలజిస్ట్, చర్మవ్యాధి నిపుణులు, నెఫ్రాలజీ మరియు యూరాలజిస్ట్, కాథలాబ్, హైమరియు టెక్నాలజీ,తో ఇలా చాలా రకాల సేవలు అందజేస్తామన్నారు. నిరంతరం అందజేసే సేవలను పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చసుకోవాలని కోరారు.

# దేశ వృద్ధిని మార్చే బడ్జెట్‌గా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :**
పేద మధ్యతరగతి వాళ్లకు ఉద్యోగులకు చిరు వ్యాపారులకు ఎంతో మేలుచేస్తూ 2025-26 బడ్జెట్ అనుకూలంగా సుమారుగా 50 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం దేశ అభివృద్ధికి నిదర్శనమని మణికొండ భాజపా అధ్యక్షులు బి.రవి కాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి చెట్టు సర్కిల్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం 5వ ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ వరుసగా 8వ సారి పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని, ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశం మునుపెన్నడు లేనివిధంగా నూతన పుంతలు తొక్కుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎం. రాఘవరెడ్డి. మాజీ కో ఆప్షన్ మెంబర్ జై లక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి ఇందిరా, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత చౌదరి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు వినోద్, ఒబిసి మోర్చా జిల్లా కార్యదర్శి శివ, రేఖ, ఆనందరావు ఎన్ గణేష్, ఈ. వెంకటేశ్వరరావు, ఓర్స్, మధు, బి. శివ కుమార్, ఏ. రాములు. సతీష్. మున్సిపాలిటీ భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిమ్స్‌లో ఘనంగా ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవం

- నిమ్స్ ఎమర్జెన్సీ బ్లాక్ నుండి పంజాగుట్ట గేట్ వరకు అవగాహనా ర్యాలీ
- పాల్గొన్న డైరెక్టర్ నగరి భీరప్ప

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 04 (జనం సాక్షి) :** ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిమ్స్ లో ఎమర్జెన్సీ బ్లాక్ నుండి పంజాగుట్ట గేట్ వరకు పెద్ద ఎత్తున వైద్యులు, వైద్య విద్యార్థులు, పారామెడికల్ విద్యార్థులు, నర్సింగ్, రోగుల బంధు వులతో అవగాహనా ర్యాలీని నిర్వహించి, లర్నింగ్ సెంటర్ లో పుస్తకవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నగరి భీరప్ప మాట్లాడుతూ వ్యక్తులు ఎవరు, వారికి ఏయే జబ్బులు ఉన్నాయి, ఎన్ని ఉన్నాయి, వారి వయసు, ఆడా, మగా అనే విచక్ష ణ లేకుండా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. ప్రతి రోగికి ఓ ప్రత్యేక కారణం ఉంటుంది. ప్రతి రోగిని ప్రత్యేకంగా, వారి అవసరాలను బట్టి, వారి రోగ కారకాలను బట్టి, నిర్ధారణ బట్టి చికిత్స పద్ధతులు అవలంబించాలన్నారు. వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ, అవ గాహన, ప్రోత్సాహం, ధైర్యం కల్పించడం ద్వారా క్యాన్సర్ ను జయించవచ్చని తెలియజేస్తూ తెలం గాణా ప్రభుత్వ సహకారంతో పూర్తిగా ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నామని తెలియచేశారు. 2025 నుండి 2027 సంవత్సరాలకు గాను రోగుల సేవే కేంద్రీకరణగా యునైటెడ్ బై యూనిక్ అనే థీమ్‌తో ప్రతి ఒక్కరినీ ప్రత్యేక దృష్టితో రోగ నిర్ధారణ చేసి క్యాన్సర్ చికిత్స చేయాలనే నినాదంతో ప్రజలకు రోగులకు అవగాహన కల్పించడం కోసం మంగళ వారం నిజాం వైద్య విజ్ఞాన సంస్థలో మెడికల్ ఆం కాలజీ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన సదస్సు జరిగాయి. క్యాన్సర్ ముందుగా గుర్తిస్తే నివారణ 100 శాతం చేయవచ్చున్నారు. క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స, ఉపశమ నం, సంరక్షణ గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

ఈ కార్యక్రమాన్ని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, డీన్ డాక్టర్ లిజా రాజశేఖర్, లెర్నింగ్ సెంటర్‌లో డాక్టర్ సత్యనా రాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్ ప్రారంభించారు. ఈ కారక్రమంలో అవగాహన కోసం అనేక పోస్టర్లను తయారు చేశారు. వారికి అవార్డులు లభించాయి. క్యాన్సర్ రిజిస్ట్రీ యొక్క ప్రాముఖ్యతను, ఐసీఎంఆర్, ఎన్.సీ.డీ.ఐ.ఆర్ పాత్రను మెడికల్ ఆంకాలజీ విభాగం ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ సదాశివుడు గుండేటి వివరించారు. హైదరాబాద్ క్యాన్సర్ రిజిస్ట్రీ, భారతీయ డేటాను నిక్షిప్తం చేశారు. హైదరాబాద్ క్యాన్సర్ రిజిస్ట్రీ డేటా పుస్తకాన్ని విడుదల చేశారు. డా. రచన, సర్జికల్ ఆంకాలజీ నుండి డా. రాజశేఖర్, రేడియేషన్ ఆంకాలజీ నుండి డా. మౌనిక, పాథాలజీ విభాగం నుండి డా. రోషిణి, డాక్టర్ లక్ష్మీ భాస్కర్, డాక్టర్ కృష్ణారెడ్డి, ఆసుపత్రి పరిపాలన నుండి అన్ని ఆర్ఎంఓఎస్‌లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.



# భూకంపం శబ్దలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జువాలజిస్ట్‌లు

**కొడంగల్ ,ఫిబ్రవరి 04(జనం సాక్షి) :** కొడంగల్ మండలం కేంద్రంలో గత వారం రోజుల కిందట ధర్మపూర్, అంగడి రైచూర్, టేకుల కోడ్ గ్రామాలలో భూకంప శబ్దాలు రావడంతో పై అధికారులకు తాసిహల్దార్ బి.విజయ్ కుమార్ నివేదిక అందించడంతో భూకంపం శబ్దాలను పరీక్షించుటకై జువాలజిస్ట్ హైదరాబాద్ నుంచి డాక్టర్ డీ. శశిధర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డాక్టర్ జి. సురేష్ టెక్నికల్ ఆఫీసర్, డాక్టర్ నరేష్ రీసెర్చ్ రిసోలర్, ఎడి సత్యనారాయణ టేకుల కోడు గ్రామపంచాయతీలో రైతు వేదికలో మీటింగ్ ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు భూకంపం శబ్దాల గురించి అవగాహన కల్పించారు. ఎవరు అధైర్య పడువద్దని ఇక్కడి వచ్చిన ప్రజలు మీ చుట్టుపక్కల వారికి ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని తెలియజేయాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో తాహసిల్దార్ విజయకుమార్,సిఐ శ్రీధర్ రెడ్డి,ఎస్ఐ సత్యనారాయణ చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీ

- జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- ఈనెల 6 నుండి కార్యకర్తల సమావేశాలు
- ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ను ఎండగడుతామని వెల్లడి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :** అందమైన అబద్ధాలు చెప్పి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అబద్ధాలతోనే కాలం వెళ్లదీస్తున్నదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మండలాల బిఆర్ఎస్ పార్టీ కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి మహిళలకు ఫ్రీ బస్సు మాత్రమే అమలు చేయగలిగిందని చెప్పారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో ఆ బస్సులు సిగపట్లకు వేదికలుగా మారాయని, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని అన్నారు.రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కే వంట గ్యాస్, రెండు లక్షల రుణమాఫీ సగం మందికి కూడా సక్రమంగా అందలేదని ఆయన దుయ్యబట్టారు. అరకొరగా అమలైన వీటిని సంపూర్ణంగా అమలు చేసినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.కేసీఆర్ పాలనలో విడుదల చేసిన 7600 కోట్ల రైతుబంధు నిధులు గత పార్లమెంటు ఎన్నికల ముందు రైతుల ఖాతాల్లో వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రైతు భరోసా నిధులు ఇవ్వలేదని అన్నారు.రెండు సార్లు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టి, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం పథకాల పేరిట నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. నాట్లప్పుడు ఇవ్వాల్సిన డబ్బులు ఓట్లప్పుడు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ మోసపు నైజానికి నిదర్శనమన్నారు.రెండు లక్షల ఉద్యోగాలు, నాలుగు వేల నిరుద్యోగ భృతి, ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు, మహిళలకు నెలకు 2500, వృద్ధులకు 4000 పింఛన్లు, వికలాంగులకు 6000 పింఛను, కళ్యాణలక్ష్మి తులం బంగారం, 12 లక్షల దళితబంధు తదితర 420 హామీలు అమలు కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు.మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 6 నుండి మండలాల వారీగా కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, చీరాల రమేష్, కొత్త కిషన్ గౌడ్, కార్యదర్శులు బహదూర్ నాయక్, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, పాశ్చ భాష, జిల్లా నాయకులు జక్క రాంరెడ్డి, పూజారి చక్రవర్తి గౌడ్, లెక్కల విఠల్ రెడ్డి, చిన్నోళ్ల యాదయ్య, నర్సింగ్ వెంకటేష్ గౌడ్, బుస్సు పుల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ ఎంపిపి కృపేష్, సొసైటీ చైర్మన్లు తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, బిట్ల వెంకట్ రెడ్డి, నాయకులు ఏనుగు భరత్ రెడ్డి, రవిగౌడ్, సీక సాయికుమార్ గౌడ్, బద్రినాథ్ గుప్త పాల్గొన్నారు.

## రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో తీరని అన్యాయం

- డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి
- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అర్బన్ ఫినాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిలతో కలిసి మాట్లాడుతూ బడ్జెట్ నిధుల కేటాయింపులో రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వివక్ష చూపిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని ప్రధాన ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఇంతమంది ఎంపీలు ఉండికూడా రాష్ట్రానికి ఏమి సాధించలేకపోయారని దుయ్యబట్టారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వివక్షతపై మనమంతా కలిసి పోరాడాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, దేప భాస్కర్ రెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, పారిజాత నర్సింహా రెడ్డి, రామ్మోహన్ గౌడ్, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె . రామస్వామి**

**చేవెళ్ల, ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో మంగలి నరేష్ నూతనంగా ఏర్పాటు చేసిన హెయిర్ సెలూన్ ను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని తెలిపారు. అనంతరం నరేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ చౌరీలు, వినోద తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కొడంగల్, ఫిబ్రవరి 04(జనం సాక్షి):** కులగణన,ఎస్సీ వర్గీకరణ నివేదికలపై తెలంగాణ అసెంబ్లీలో కీలక చర్చ జరిపారు. ఈ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికకు కేబినెట్ ఆమోదం తెలపడంతో కొడంగల్ పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఎసిఎస్ అధ్యక్షులు శివకుమార్ గుప్తా,మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ నాయకుల పాల్గొన్నారు.





# కళ్యాణం కమనీయం

- చుక్కాపూర్‌లో ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం

**తలకొండపల్లి ఫిబ్రవరి 04 (జనంసాక్షి):** చుక్కాపూర్ గ్రామ శివారు ప్రాంతంలోని వెలిసిన అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు ఈనెల 03 నుండి07 వరకు నిర్వహించ తలపెట్టిన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం దేవాలయ ప్రాంగణం లో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణోత్సవం కనుల విందుగా కొనసాగింది. స్వామివారి కళ్యాణాన్ని గ్రామానికి చెందిన ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి ప్రియాంక-పాండురంగారెడ్డి దంపతులు కళ్యాణాన్ని జరిపించారు.ఈ కళ్యాణాన్ని వేద పండితులు ఆంజనేయ శర్మ,వెంకటేశ్వర శర్మ, శ్యాంసుందర శర్మ, రామశంకర శర్మల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో వేదమంత్రోచరణల మధ్యన భాజా భజంత్రీలతో జరిపించారు.ఈ సందర్భంగా భక్తులకు పాండురంగారెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్యాంసుందర్ గుప్తా దంపతులు, నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, డిసిసి మోహన్ రెడ్డి, అంజిరెడ్డి, యాదయ్య గౌడ్, రంగారెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, పెద్దయ్య గౌడ్, సత్తిరెడ్డి, మధుసూదన్, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య, జంగారెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, సంతోష్ రెడ్డి, మల్లయ్య, డేవిడ్, వెంకటయ్య, కాలూరు నరసింహ, విరాట్, కొప్పు యాదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామనాథం, ఉపాధ్యాయ బృందం, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు - వెయ్యి గొంతుకల పోస్టర్ ఆవిష్కరణ

**ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్**



**కుల్కచర్ల, ఫిబ్రవరి 4 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు-వేయి గొంతుకల పోస్టర్ను బీఆర్ఎస్ నాయకులు బృంగి హరికృష్ణ, మాజీ సర్పంచులు జోగు వెంకటయ్య గౌడ్, డాక్టర్ జానకిరామ్, బిజెపి నాయకులు చంద్రలింగం, గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి సిహెచ్ ఆనందం, మైనార్టీ నాయకులు జలీల్‌ల చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కర్రే భరత్ కుమార్, తుప్పలి వెంకటేష్, తుప్పలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణపై ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో తలపెట్టిన లక్ష డప్పులు- వెయ్యి గొంతుకల కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరూ డప్పులతో పెద్ద ఎత్తున మాదిగ బిడ్డలు, దండోరా నాయకులు మేధావులు కళాకారులు యువకులు మహిళలు హాజరై ఎమ్మార్పీఎస్, దండోరా సత్తా ఏంటో ఒకసారి చూపించి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జంబు వెంకటయ్య, జి నర్సింలు, బిచ్చయ్య, దొమ్మబాబు, చిన్న గోపాల్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయుత

**బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్**



**తాండూరు ఫిబ్రవరి 4(జనంసాక్షి) :** మృతురాలి కుటుంబ సభ్యులకు బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన బంకుల బుగ్గమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంతక్రియలకు ఆర్థిక సహాయం చేశారు. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన లొంకా వెంకట్, లొంకా రాములు, కృష్ణ, శ్రీనివాస్, బి. రాములు. అంజిలాప్ప, దస్తప్ప, డీలర్ శ్రీనివాస్, అశోక్, యాదప్ప, రాజు, తదితరులు ఉన్నారు.

# డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : కార్పొరేటర్





**హయత్ నగర్, ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు డివిజన్లోని సూర్య కాలనీలో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ సూర్య నగర్ కాలనీ ప్రధాన రోడ్డు మార్గం నిర్మాణం వల్ల కేవలం సూర్య నగర్ కాలనీవాసులకు మాత్రమే కాకుండా పరిసర కాలనీలు పద్మాలయ కాలనీ, పరమేశ్వర కాలనీ, గాయత్రి నగర్ కాలనీ, బ్లడ్ బ్యాంక్ కాలనీ, సూర్య నగర్ కాలనీ -1, సూర్య నగర్ కాలనీ -2, సూర్య నగర్ కాలనీ -3, కాలనీవాసులకు రోడ్ సమస్య నుండి విముక్తి లభిస్తుందని, వివిధ కాలనీలకు వెళ్ళు ప్రధాన రోడ్డు మార్గం ఇదే కావడంతో వర్షాకాలంలో కాలనీ వాసులు రోడ్డు అంత బుడదగా మారి చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. రానున్న రోజుల్లో హయత్ నగర్ డివిజన్ను మరింత అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ దామోదర్, ఏఈ హేము నాయక్, బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శీను, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, నాయకులు శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**పేద,మధ్యతరగతి, రైతుల సంక్షేమ బడ్జెట్**

కేంద్ర బడ్జెట్ 2025-2026 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదు, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దర్శనీకత, స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సు తో కూడిన వికసిత్ భారత్ కు ఒక రూట్ మ్యాప్ అని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. పేద, మధ్య తరగతి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కుగాను హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాన్ని శ్రీను ఆధ్వర్యంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం, మధ్యతరగతి ఉపశమనం, మహిళలు, యువతకు, సాధికారత, కల్పించడం నుంచి స్టార్ట్ ప్ లకు ప్రోత్సహించడం వరకు మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుదారులను ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని, వారి కలను సాకారం చేసే దిశగా రూపొందించబడిందని తెలిపారు. బడ్జెట్ లోనే కాకుండా బడ్జెట్ బయట కూడా సంక్షేమానికి పెద్దపీట వేయడం, పదేళ్లుగా అనేక కొత్త పథకాలను తీసుకొచ్చి నిధులు కేటాయింపులను పెంచుతూ, సామాన్య ప్రజల జీవన ప్రమాణలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. 2047 నాటికి దేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్లుగా 2014 లో వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ. 2 లక్షల ఉండగా ఇప్పుడు దాన్ని రూ. 12 లక్షలకు పెంచారు. 2,500 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారి నిర్మాణం చేపట్టారు. 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణ పనులు సాగుతున్నాయి. కేంద్రం నిధులతో 340 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్ పూర్తి చేస్తాము. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్, మహిళా అధ్యక్షురాలు పార్వతి, ప్రధాన కార్యదర్శి గోవింద చారి, వస్పురి వెంకటేష్, జంజ్య నాయక్, సురేష్, శక్తి సింగ్, నర్సింహా, గంగాని రాము, బాలు, మొగులయ్య, సురేష్, శ్రీకాంత్, శ్రీధర్, జంగం, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కులగణన శాతం తక్కువ చేయడం సరికాదు

- **ప్రభుత్వం బీసీలకు ఎన్నికలల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి : అఖిలపక్ష పార్టీలు**



**యాలాల ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** యాలాల్ మండల కేంద్రంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో బీసీ కులగణన జరిగిన తరువాతనే ఎన్నికలకు వెళ్లాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి పక్ష పార్టీ నాయకులు, బీసి నాయకులు బీఆర్ ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్ రెడ్డి, ఆకుల బస్వరాజ్, సి.పి.ఎం మండల కార్యదర్శి యు. బుగ్గప్ప, బీజేపీ మండల అధ్యక్షులు శివకుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలను అణచివేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. 2014లో బీసీలు 52శాతంగా ఉండగా 2024లో 46 శాతంకు చేరిందని ప్రభుత్వం లెక్కలు చూపిస్తుందని, ఈ పదేండ్లలో బీసీలు ఎలా తగ్గుతారని ప్రశ్నించారు.

రిజర్వేషన్లను కాపాడేందుకు 7శాతం ఉన్న ఓసీల జనాభాను 15.79 శాతంకు పెంచారని విమర్శించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు ఉండగా 2024లో కేవలం 4 కోట్లుగా పెరిగి 3.54 కోట్ల జనాభా ఉన్నట్లు ప్రకటించడంలో అంత్యరేమిటి అని అన్నారు. ప్రస్తుతం చూపిన లెక్కలు నిజం చేస్తున్నాయన్నారు.ఎన్నికల కోసం ప్రభుత్వం తప్పుడు లెక్కలు ప్రకటించిందని ద్వజమెత్తారు. 4 కోట్లకు పైగా ఉన్న తెలంగాణ జనాభాలో బీసీలు 60శాతంకు పైగా ఉంటారని అన్నారు. రాష్ట్రంలో మరోసారి బీసీల కుల గణన చేపట్టి తీరాలన్నారు. 100శాతం లెక్కలు చేసిన తరువాతే క్యాబినెట్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలనని అన్నారు. బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార్,చిన్నారెడ్డి పటేల్, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన మరమ్మత్తు పనులను చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**కొడంగల్, ఫిబ్రవరి 04(జనం సాక్షి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన మరమ్మత్తు పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొడంగల్ మండలం అంగడి రాయిచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, లాబరేటరీ, మందుల నిల్వ గదితో పాటు ఔట్ పేషెంట్, ఏఎంసీ తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భవన లీకేజీలను పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా ఆసుపత్రి, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లు సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 7 ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేసిన మందుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ పరీక్షలపై ఆయన ఆరా తీశారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో తహసిల్దార్ విజయ కుమార్, డాక్టర్లు బుస్రా, జ్యోతి, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

## కూకట్పల్లి అట్టగుట్ట సొసైటీలో రస ఫుడ్ కోర్టు ఏర్పాటు

**ప్రముఖ సినీ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్లచే ప్రారంభం**



**కూకట్ పల్లి, పిబ్రవరి 4 (జనంసాక్షి) :** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల అడ్డగుట్ట సొసైటీలో నూతనంగా ఏర్పాటు చేసిన రస ఫుడ్ కోర్ట్ను సినీ హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్, టియూడబ్లూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్నాని మారుతీ సాగర్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన వంటకాలను అందించే దిశగా ఫుడ్ కోర్ట్ లు వెలియడం, వాటిని ప్రస్తుతం యువత ఉపాధి మార్గంగా ఎంచుకొని ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. మంచి వంటకాలను అందించే ఏ హోటల్ కైనా ఆదరణ ఉంటుందని, శుచి శుభ్రత పాటించే విషయంలో నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కోర్టు యజమాని ఫిరోజ్ ఖాన్, అహ్మదుల్లా ఖాన్, మధు కోక తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండల ఇన్చార్జి ఎంపివోగా నాగరాజు బాధ్యతలు



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 4 (జనం సాక్షి):** మండల ఇన్చార్జి పంచాయతీ అధికారిగా రేగడి మైలారం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నాగరాజును నియమిస్తూ వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారి జయసుధ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు మంగళవారం కార్యాలయంలో ఇన్చార్జి మండల పంచాయతీ అధికారిగా నాగరాజు భాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ ఎంపీవోగా విధులు నిర్వహించిన మహేశ్ కుమార్ దుద్యాల్ మండల ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఇన్చార్జి ఎంపీఓ నాగరాజుకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# గొప్ప ఆర్థిక వ్యవస్థగా భారత్

**చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం**



**చేవెళ్ల, ఫిబ్రవరి 04 (జనంసాక్షి) :** రానున్న రోజుల్లో భారత్ ప్రపంచంలో గొప్ప ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, భాజపా నాయకులు కేఎస్ రత్నం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా రంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి భాజపా శ్రేణులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు చేవెళ్ల పట్టణ కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో పేదరిక నిర్మూలన దిశగా అడుగులు పడుతున్నాయి అన్నారు. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభం నెలకొన్న భారత్ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్యత నిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రా కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్, డాక్టర్ మాల్గారి వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మల్ గారి భుజంగ రెడ్డి, జి కృష్ణ గౌడ్, చేగురి ప్రవీణ్ రెడ్డి, పిసరి శ్రీకాంత్ రెడ్డి, పత్తి సత్యనారాయణ, అభిలాష్ బాబు, బల్ రెడ్డి, బొబ్బిలి కుమార్, అదిరే రమేష్, సామ కృష్ణా రెడ్డి, వెంకటేష్, బి క్రిష్ణ, ఉమాశంకర్, కర్ణాకర్, పెద్దోళ్ల కృష్ణ,కె కృష్ణ, టి మధుమోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, మల్గారి భార్గవ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ప్రకాష్, జయసింహ రెడ్డి, భాస్కర్, రాజు, యాదయ్య , రుషి, కె కర్ణాకర్, అభిషేక రెడ్డి, మహేందర్, భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో రాణించాలి



**మల్కాజిగిరి,ఫిబ్రవరి4(జనంసాక్షి)** స్వయంకృషితో ఎదిగి నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు పేర్కొన్నారు. నేరేడ్ మెట్ లో కేకే ఇరానీ చాయ్ హోటల్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోటల్ పరిసర ప్రాంతాలను సుచి శుభ్రతతో ఉంచుకొని వినియోగదారులకు రుచికరమైన ఇరానీ చాయ్ అందించి వారి మన్నలను పొందాలని తెలిపారు.నేటి యువత చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని, స్వయంకృషితో ఎదిగి వ్యాపారంలో రాణించాలని, కష్టపడి పని చేస్తే తప్పకుండా విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి కిరణ్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్ ,ఫిబ్రవరి 04 (జనం సాక్షి):**

కొడంగల్ లో నిర్మించే మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. పవన నమూనా మ్యాపులను పరిశీలించి.నిర్మాణ పనులపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కలెక్టర్ తో పాటు కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

## నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌కు వినతి




**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (జనంసాక్షి) :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం సికింద్రాబాద్ జోనల్ కమీషనర్ రవి కిరణ్ ను కలిసి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న పనులు ఆగిపోవడంతో పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలో నిధులు మంజూరుకు చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి అచ్యుతరావు, కావాలి శ్రీనివాస్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.



### బొంరాస్ పేట పెద్ద చెరువులో

# యువకుడు గల్లంతు

**ఎస్సై అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళ గాలింపు చర్యలు**

**బొంరాస్ పేట, ఫిబ్రవరి 4 (జనం సాక్షి):** మండల పరిధిలోని హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి శివారులోని బొంరాస్ పేట పెద్ద చెరువులో యువకుడు గల్లంతైన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.దుద్యాల మండలం కుదురుమళ్ళ గ్రామానికి చెందిన రవి(27) పెళ్లి వేడుకలకు వెళ్లి తిరిగి వస్తూ చెరువు దగ్గర స్నానం చేసేందుకు ఆగి ప్రమాదవశాత్తు గల్లంతైనట్లు స్థానికులు తెలిపారు. స్థానిక ఎస్సై అబ్దుల్ రావుఫ్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.కోట్ పల్లి జలాశయంలోని గజ ఈతగాళ్లను సాయంత్రం రప్పించి రాత్రి 8 గంటల వరకు కూడా ఎస్సై ఆధ్వర్యంలో గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగాయి.

# నిజంవైపు "జనంసాక్షి"

**షాద్ నగర్ (జనంసాక్షి) :**

**ఆశ్రమాలు భవిష్యత్ తరాల సంపదలు..**

భారతదేశంలో ఏ ఆశ్రమాలైన భవిష్యత్తు తరాలకు అవి ఆధ్యాత్మిక సంపదలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు వివరించారు. శ్రీ మలయాళ స్వామి ఆశ్రమం ఆనాడు 1976వ ప్రాంతంలో పట్టణానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కీర్తిశేషులు పలబట్ల వజ్రలింగం తన ఆస్తుల్లో కొంత భాగాన్ని రామకోటి జపయోగ్యం పేరిట శ్రీ మలయాళ స్వామి ఆశ్రమానికి వీలునామ చేశారని తెలిపారు. భావితరాల కోసం నిరంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగే విధంగా ఆస్తులను సమకూర్చారు అని వివరించారు. ఎంతోమంది భక్తులు అనేక ప్రాంతాలకు చెందినవారు శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ నిర్వహణ కోసం ఆస్తులను కూడా కేటాయించాలని ఇందులో భాగంగానే ఆశ్రమానికి సంబంధించిన నందిగామ పరిధిలోని సర్వే నెంబర్ 1391 లో భూమి, అదేవిధంగా పట్టణంలోని రైతు కాలనీలో సర్వేనెంబర్ 530 లో 520 చదరపు గజాల విలువైన స్థలం, పట్టణ నడిబొడ్డులో ఒక ఎకరాకు పైగా శ్రీ మలయాళ స్వామి ఆశ్రమం ఉన్నాయని, అదేవిధంగా ఫరూక్ నగర్ మండలంలోని చించోడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ లంకాల సరళ రెడ్డి ఐదు ఎకరాల స్థలాన్ని ఈ ఆశ్రమం పేరిట చేశారని గుర్తు చేశారు. ఎంతో సాధారణంగా నడుస్తున్న ఆశ్రమ వ్యవహారం ఇప్పుడు మీడియా కథనాల ద్వారా కొన్ని వాస్తవాలు వెలుగు చూడడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ లక్ష్యం కోసం ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఆస్తుల వ్యవహారంలో వ్యక్తిగత ప్రమేయం ఉండడం సరికాదని అన్నారు.

**మరి ఇదేంటి..?**

శ్రీ మలయాళ స్వామి ఆశ్రమ ఆస్తుల విషయంలో కొన్ని అనుమానాలు మీడియా ద్వారా చూడడం జరిగిందని అన్నారు. మలయాళ స్వామి ఆశ్రమం ఆస్తిని ఇతరుల పేరిట బదలాయింపు కోసం మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న సందర్భం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. రైతు కాలనీలో ఉన్న 520 గజాల స్థలంలో ఉన్న కట్టడానికి సంబంధించి కరెంటు బిల్లును దయానంద స్వామి ఆశ్రమం పేరిట కాకుండా తన సొంత పేరిట మార్చుకోవడం ఎందుకని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. నందిగామలో ఉన్న భూమి ఏమైందని ఆయన పత్రికాముఖంగా ప్రశ్నించారు.




అదేవిధంగా చించోడు గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 1391 లో ఉన్న ఐదు ఎకరాల భూమిని లంకాల సరళ రెడ్డి ఆశ్రమానికి రాసి ఇవ్వగా ఆ తర్వాత గంపరాధ అనే మహిళ పేరు మీద ఏలా అమలు అయ్యిందని అదేవిధంగా ఐదు ఎకరాలలో రెండు ఎకరాలు గంప రాధ మరో మూడు ఎకరాలు వాడియాల పర్వతారెడ్డి పేరుపై ఎలా అమలు జరిగిందని శ్రీ మలయాళ స్వామి ఆశ్రమం హక్కు ఎందుకు వైదొలిగిందని అనుమానాలు వ్యక్తం చేశారు.

**హవ్వా అద్దెకు ఆశ్రమం ఇస్తారా..**

ఎవరైనా ఈ భూ ప్రపంచంపై ఆశ్రమాలను అద్దెకు ఇస్తారా అని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆశ్చర్య వ్యక్తం చేశారు. శ్రీ మలయాళ స్వామి ఆశ్రమంపై టూలెట్ బోర్డును తగిలించడం మంచి సంప్రదాయం కాదని హితవు పలికారు జనంసాక్షి కథనాల తర్వాత వాటిని తొలగించడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికి కూడా తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని ఈ ఆస్తుల విషయం ఇంకా నిర్వహణ సంబంధించిన దయానంద స్వామి భక్త సమాజానికి వారి మనోభావాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా ఆశ్రమాన్ని సజావుగా నడపాలని హితబోధ చేశారు. ఆశ్రమంలో అక్రమాలకు తావిచ్చే ప్రసక్తే లేదని దీని అభివృద్ధికి కృషి చేసిన వారు ఎందరో ఉన్నారని వారి అభిష్టాలకు భిన్నంగా మలయాళ స్వామి ఆశ్రమ వ్యవహారంలో ఎవరు అక్రమంగా తలదూర్చిన వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని ఈ సందర్భంగా బక్కని నరసింహులు హెచ్చరించారు.

# మగ్దూం మొహియుద్దీన్‌కు ఘన నివాళులు



**హయత్ నగర్, ఫిబ్రవరి 4 (జనం సాక్షి) :**

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రముఖ కవి, కార్మిక వర్గ విప్లవకారుడు కామ్రేడ్ మగ్దూం మొహియుద్దీన్ 117వ జయంతిని సిపిఐ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి హాజరై, మగ్దూం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ మగ్దూం మొహియుద్దీన్ కవి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడిగా, కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడిన మహనీయుడిగా గుర్తింపు పొందారని అన్నారు. వారి కవిత్వం విప్లవోద్యమానికి మార్గదర్శిగా నిలిచిందని, మొహియుద్దీన్ జీవిత సాధనలను స్మరించుకుంటూ, ఆయన స్ఫూర్తిని తీసుకుని సామాజిక న్యాయం కోసం పోరాడాలని యువతను కోరారు. మొహియుద్దీన్ కవితలు, పోరాటాలు ఈనాటి సమాజంలో కూడా ప్రస్తుతం ఉన్నాయని అన్నారు. వాటిని అనుసరించి నేటి సమాజంలోనూ మగ్దూం ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎల్ బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి బాతరాజు నర్సింహ, మండల సహాయ కార్యదర్శులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మర్రి శోభన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, మండల ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు చెంది వెంకట్, గోల్కొండ నాగరాజు, కార్యనిర్వహణ అధ్యక్షులు మందుల కృష్ణ, ప్రజా నాట్య మండలి మండల కార్యదర్శి ఇరుగు జ్యోతి, మండల కార్యవర్గ సభ్యులు శ్రీదర్ రెడ్డి, రాములు, అరుణ, సౌజన్య, సుమతి, అలివేణి, యమున, వివిధ శాఖా కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.